TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు      తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

## విలేఖరులు కావలెను...


మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్ : హైదరాబాద్   సంపుటి :01   సంచిక : 162   మంగళవారం 04-02-2025   పేజీలు :06   వేల : 05/-

# కులగణన సర్వేపై అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

**హైదరాబాద్ (మన వెలుగు) ఫిబ్రవరి 03 :** స్థానిక ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ నివేదికలపై చర్చించేందుకు అసెంబ్లీ, మండలి ప్రత్యేకంగా సమావేశం అవుతోంది. సమగ్ర కులగణన సర్వే, స్థానిక ఎన్నికల్లో బీసీ కోటా, ఎస్సీ వర్గీకరణ నివేదికలపై ముందుగా కేబినెట్ భేటీలో చర్చిస్తారు. అనంతరం ఈ నివేదికలపై అసెంబ్లీలో చర్చ జరగనుంది. స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ 42 శాతానికి పెంచుతామని, ఎస్సీ వర్గీకరణకు అనుకూలమంటూ ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ప్రభుత్వానికి సవాల్‌గా మారాయి. అయితే సీఎం రేవంత్ మాత్రం దీనిపై వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగానే అసెంబ్లీ ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ చర్చలో బీఆర్ఎస్, బీజేపీ సభ్యులనూ భాగస్వాములను చేసి.. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే చట్టాన్ని సవరించాలని కోరుతూ అసెంబ్లీ తీర్మానాన్ని కేంద్రానికి పంపనున్నారు. ఈ సమావేశాల్లో బీఆర్ఎస్‌ను టార్గెట్ చేసేందుకు కాంగ్రెస్ ఏ విధంగా వ్యవహరించబోతోందనే అంశంపై ఆ పార్టీ నేతలు సంకేతాలు ఇస్తున్నారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క రోజులోనే సమగ్ర కుటుంబ సర్వే పేరుతో ఓ సర్వేను చేపట్టారు. రాష్ట్రంలోని ప్రజల స్థితిగతులు తెలుసుకోవడానికి ఈ సర్వే చేపడుతున్నట్టు అప్పట్లో బీఆర్ఎస్ నేతలు తెలిపారు. అయితే ఆ సర్వే వివరాలను గత కేసీఆర్ సర్కార్ ఎందుకు బయటపెట్టలేదన్నది కాంగ్రెస్, బీజేపీల నుంచి ఇప్పటికీ వినిపిస్తున్న వాదన. తాజాగా అదే అంశంపై బీఆర్ఎస్‌ను టార్గెట్ చేశారు కాంగ్రెస్ సీనియర్ నేత షబ్బీర్ అలీ. బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన సర్వే ద్వారా ప్రజల స్థితిగతులు తెలుసుకుని ఎన్నికల్లో తాయిలాలు ఇచ్చేందుకు దాన్ని వాడుకున్నారని కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ ఆరోపించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వే అలాంటిది కాదన్నారు. అయితే బీఆర్ఎస్ మాత్రం కులగణన సర్వేను తప్పుల తడక అని



విమర్శిస్తోంది. సర్వే చేయకుండా కులగణన నివేదిక ఇచ్చారని.. ఎన్నికల కోసమే హడావుడి సర్వే చేశారని ఆరోపించారు మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్. కులగణన సర్వేపై చర్చ కోసమే అసెంబ్లీ ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నప్పటికీ.. ఈ అంశంలో బీఆర్ఎస్‌ను ఎదుర్కోవడానికి, టార్గెట్ చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టమైన ముందస్తు వ్యూహంతోనే ఉన్నట్టు కనిపిస్తోంది. మరోవైపు ఈ సమావేశంలో అధికార, విపక్షాల మధ్య ఏ రకమైన మాటల తూటాలు పేలబోతున్నాయన్నది ఆసక్తికరంగా మారింది.

# ముగిసిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం

**ఢిల్లీ (మన వెలుగు) ఫిబ్రవరి 03 :** అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి తెరపడింది. గెలుపుపై అటు ఆప్ నేతలు , ఇటు బీజేపీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈసారి 55 సీట్లలో బీజేపీ గెలుస్తుందన్నారు కేజ్రీవాల్. ఫిబ్రవరి 5వ తేదీన ఆప్‌కు గుణపాఠం తప్పదని, కేజ్రీవాల్ శీష్‌మహల్‌ను సామాన్య ప్రజల కోసం తెరుస్తామన్నారు అమిత్‌షా దేశరాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగిసింది. ఎల్లుండి 70 స్థానాల్లో పోలింగ్ జరుగుతుంది. ఫిబ్రవరి 8వ తేదీన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతాయి. ఆప్, బీజేపీ , కాంగ్రెస్ పార్టీల మధ్య త్రిముఖ పోటీలో ఎవరు గెలుస్తారన్న విషయంపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. మూడు పార్టీల తరపున అగ్రనేతలు చివరి రోజు కూడా సుడిగాలి ప్రచారం చేశారు. ఆప్ అభ్యర్థులకు మద్దతుగా కేజ్రీవాల్ , సీఎం ఆతిశీ రోడ్‌షో నిర్వహించారు. 2013 నుంచి ఢిల్లీలో ఆప్ జైత్రయాత్ర కొనసాగుతోంది. ఈసారి కూడా ఢిల్లీలో తమదే విజయమన్నారు కేజ్రీవాల్. ఆమ్ ఆద్మీ పార్టీకి ఈసారి 55 సీట్లు రావడం ఖాయమన్నారు. అయితే మహిళలు భారీగా ఓటేస్తే ఆ సంఖ్య 60కి చేరుతుందన్నారు కేజ్రీవాల్. తాము మూడు సీట్లు మాత్రమే గెలుస్తామని బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. బీజేపీ అభ్యర్థుల తరపున కేంద్రమంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ ప్రచారం చేశారు. కేజ్రీవాల్‌పై ఆఖరి ప్రచారసభలో విరుచుకుపడ్డారు అమిత్‌షా. ఈసారి బీజేపీ గెలుపు ఖాయమని, బీజేపీ అధికారం లోకి రాగానే శీష్‌మహల్‌ను సామాన్యప్రజల కోసం తెరుస్తామన్నారు. ఆప్ అవినీతికి ఫిబ్రవరి 5వ తేదీన ఢిల్లీ ప్రజలు గుణపాఠం చెప్పబోతున్నారని అన్నారు. బడ్జెట్‌లో 12 లక్షల వరకు ట్యాక్స్ ఫ్రీ చేయడంతో మధ్యతరగతి ప్రజల ఓట్లు తమకే భారీగా పోలవుతాయన్న అంచనాలో బీజేపీ నేతలు ఉన్నారు. ఆప్ అభ్యర్థులకు మద్దతుగా కేజ్రీవాల్ , సీఎం ఆతిశీ రోడ్‌షో నిర్వహించారు. 2013 నుంచి ఢిల్లీలో ఆప్ జైత్రయాత్ర కొనసాగుతోంది. ఈసారి కూడా ఢిల్లీలో తమదే విజయమన్నారు కేజ్రీవాల్. ఆమ్ ఆద్మీ పార్టీకి ఈసారి 55 సీట్లు రావడం ఖాయమన్నారు. అయితే మహిళలు భారీగా ఓటేస్తే ఆ సంఖ్య 60కి చేరుతుందన్నారు కేజ్రీవాల్. తాము మూడు సీట్లు మాత్రమే గెలుస్తామని బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. బీజేపీ అభ్యర్థుల



తరపున కేంద్రమంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ ప్రచారం చేశారు. కేజ్రీవాల్‌పై ఆఖరి ప్రచారసభలో విరుచుకుపడ్డారు అమిత్‌షా. ఈసారి బీజేపీ గెలుపు ఖాయమని, బీజేపీ అధికారం లోకి రాగానే శీష్‌మహల్‌ను సామాన్యప్రజల కోసం తెరుస్తామన్నారు. ఆప్ అవినీతికి ఫిబ్రవరి 5వ తేదీన ఢిల్లీ ప్రజలు గుణపాఠం చెప్పబోతున్నారని అన్నారు. బడ్జెట్‌లో 12 లక్షల వరకు ట్యాక్స్ ఫ్రీ చేయడంతో మధ్యతరగతి ప్రజల ఓట్లు తమకే భారీగా పోలవుతాయన్న అంచనాలో బీజేపీ నేతలు ఉన్నారు. మూడు పార్టీలు కూడా ఓటర్లపై ఉచితాల మంత్రాన్ని ప్రయోగించాయి. ఉచితాలతో ఏ పార్టీ ఓటర్లను ఆకట్టుకుందన్న విషయం ఫిబ్రవరి 8వ తేదీన తేలబోతోంది. కోటి 50 లక్షల మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోబోతున్నారు. మహిళా ఓటర్లను ఆకట్టుకోవడానికి అన్ని పార్టీలు పోటీ పడుతున్నాయి.

# త్వరలో 100 అమృత్ భారత్ రైళ్లు

## - తెలుగు రాష్ట్రాలకు భారీగా కేటాయింపులు

2026లోపు దేశమంతా కవచ్ టెక్నాలజీ ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర రైల్వే, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్‌కాస్టింగ్ మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. ముఖ్య స్టేషన్ల పరిధిలో కవచ్ టెక్నాలజీని వేగంగా ఏర్పాటు చేస్తున్నామని, త్వరలో అన్ని చోట్ల పూర్తిచేస్తామని తెలిపారు. అలాగే.. సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. రైల్వే బడ్జెట్‌లో తెలుగు రాష్ట్రాలకు కేటాయింపులు జరిగాయని తెలిపారు. ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో సోమవారం అశ్విని వైష్ణవ్ మాట్లాడారు. త్వరలో దేశవ్యాప్తంగా 100 అమృత్ భారత్ రైళ్లు కూడా వస్తాయని అశ్విని వైష్ణవ్ తెలిపారు. 200 వందే భారత్ రైళ్లు కూడా అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. మొత్తం రైల్వే నెట్‌వర్క్‌లో ఆటోమేటిక్ రైలు రక్షణ (%ఖుటశీఎఫ్‌ఱష్ తీఖుఱఅ జూతీశీవ్‌ఱశీఅ -ూూ%) టెక్నాలజీ కవాచ్‌ను అమలు చేస్తామని తెలిపారు. 2026 నాటికి కవాచ్ వ్యవస్థను దేశవ్యాప్తంగా అమలు

2లో

# తెలంగాణలో కులగణన పూర్తి చేశాం

తెలంగాణలో కులగణన పూర్తి చేశాం.. ఈ కులగణనలో ఆశ్చర్యకరమైన విషయాలు బయటపడ్డాయి.. అంటూ లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చలో భాగంగా రాహుల్‌గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.



దేశంలో 90 శాతం జనాభా ఉన్న ఓబీసీలు, దళితులు, ఆదివాసీలు, మైనారిటీలకు హక్కులు దక్కడం లేదంటూ పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో నిర్వహించిన కులగణన గురించి ప్రస్తావించారు.. తెలంగాణలో కులగణన పూర్తి చేశామని, 90 శాతం జనాభా ఈ వర్గాలే ఉన్నట్టు తేలిందన్నారు. తెలంగాణ జనాభాలో 90 శాతం మంది ఓబీసీలు.. దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు ఉన్నారంటూ రాహుల్ గాంధీ వివరించారు. బీజేపీలో కూడా 50 శాతం మంది ఎంపీలు ఓబీసీ వర్గానికి చెందిన వాళ్లేనని, కానీ వాళ్లకు మాట్లాడే అధికారం లేదంటూ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టినప్పుడే ఆయా వర్గాలకు న్యాయం జరుగుతుందని స్పష్టంచేశారు. దీని కోసం దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రపతి ప్రసంగంలో కొత్త విషయాలు లేవని.. నిరుద్యోగ సమస్యను నుంచి దేశం బయట పడలేదని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. మేక్ ఇన్ ఇండియా వల్ల ఎలాంటి మార్పు జరగలేదని వివరించారు. ప్రధాని మోదీ మేక్ ఇన్ ఇండియా నినాదం మంచిదే అయినప్పటికీ.. దాని లక్ష్యం నెరవేరడం లేదన్నారు రాహుల్‌గాంధీ. నిరుద్యోగ సమస్యను అప్పటి యూపీఏ ప్రభుత్వంతో పాటు ఇప్పటి ఎన్డీఏ సర్కార్ కూడా పరిష్కరించలేదన్నారు. ఉత్పత్తి రంగంలో చైనా మనకంటే పదేళ్లు ముందుందని, భారత్ పూర్తిగా వెనకబడిపోయిందంటూ పేర్కొన్నారు. తయారీరంగంపై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు.

# మహా కుంభమేళాకి 35 కోట్ల మంది



ఇప్పటి వరకూ మహా కుంభమేళాకి 35 కోట్ల మంది వచ్చారని అధికారులు వెల్లడించారు. మౌని అమావాస్యతో పాటు వసంత పంచమి కారణంగా భక్తుల తాకిడి ఎక్కువగా ఉందని తెలిపారు. ఇవాళ (ఫిబ్రవరి 3వ తేదీ) ఉదయం 8 గంటల సమయానికి కేవలం ఒక్కరోజులోనే దాదాపు 62 లక్షల మంది భక్తులు మహా కుంభమేళాకు వచ్చారు. చరిత్రలో ఒక్కరోజులోనే కుంభమేళాకు ఇంత మంది ఎప్పుడూ రాలేదని చెబుతున్నారు అధికారులు. ఈ సారి రికార్డు స్థాయిలో రద్దీ నెలకొంది. మహా కుంభమేళాకి మరో 23 రోజుల సమయం ఉంది. మిగిలిన ఈ రోజుల్లో కనీసం మరో 5 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. కేవలం దేశ నలుమూలల నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా భక్తులు ఈ సారి ఎక్కువగా తరలి వస్తుండడం విశేషం. ఫిబ్రవరి 2వ తేదీన దాదాపు కోటి 20 లక్షల మంది భక్తులు త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించారు. మౌని అమావాస్య రోజున దాదాపు 8 కోట్ల మంది భక్తులు పుణ్య స్నానాలు ఆచరించినట్టు అధికారులు వెల్లడించారు. మకర సంక్రాంతి రోజున 3.5 కోట్ల మంది, జనవరి 30వ తేదీన రెండు కోట్ల మంది భక్తులు వచ్చారు. పౌష్య పూర్ణిమ రోజున కోటి 70 లక్షల మంది హాజరయ్యారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ఆ సమయంలోనే త్రివేణి సంగమంలో నదీ స్నానం చేశారు. అతి పెద్ద ఆధ్యాత్మిక ఉత్సవంగా పేరు తెచ్చుకున్న మహా కుంభమేళాకు వెళ్లడం ఎంతో పుణ్యమని విశ్వసిస్తారు భక్తులు. ముఖ్యంగా ఆ సమయంలో నదీ స్నానం ఆచరించడం ఉత్తమమని భావిస్తారు. ఈ ఏడాది జనవరి 13వ తేదీన మొదలైన మహా కుంభమేళా..ఫిబ్రవరి 26వ తేదీ వరకూ కొనసాగనుంది. ఇప్పటికే ఎన్నో రికార్డులు బద్దలు కొడుతున్న ఈ ఉత్సవం..రాబోయే రోజుల్లో మరెన్నో రికార్డులు సాధిస్తుందని అంచనా వేస్తున్నారు. యోగి సర్కార్ కూడా ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోంది. అత్యాధునిక సాంకేతికతతో ఏర్పాట్లు చేసింది. అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తోంది.

TEL:T/TG/2024/0814
మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY



# త్వరలో 100 అమృత్ భారత్ రైళ్లు

చేస్తామని.. రైల్వే భద్రత కోసం ఎన్నో సంస్కరణలు చేపట్టినట్లు తెలిపారు. ఇండియన్ రైల్వే కోసం 2.52 లక్షల కోట్లను కేంద్ర బడ్జెట్‌లో కేటాయించినట్లు తెలిపారు.రైల్వేబడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు రూ.9,417 కోట్లు కేటాయింపులు జరిగాయని తెలిపారు. ఏపీలో రూ.84,559 కోట్ల పనులు నిర్మాణంలో ఉన్నాయని వివరించారు.. అలాగే.. ఏపీలో 73 రైల్వేస్టేషన్లు అభివృద్ధి చేస్తున్నామని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. 1560 కి.మీ.కొత్త రైల్వేలైన్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఏపీకి యూపీఏ హయాం కంటే.. ఎక్కువ నిధులను కేటాయించినట్లు తెలిపారు. ఏపీకి 11 రెట్ల కేటాయింపులు పెరిగాయని వివరించారు.ఇక రైల్వే బడ్జెట్‌లో తెలంగాణకు రూ.5337 కోట్లు నిధులు మంజూరు చేశామని అశ్విని వైష్ణవ్ తెలిపారు. కాజీపేటలో రైల్వేప్రొడక్షన్ యూనిట్ ఏర్పాటు చేస్తామన్నారు.ఇప్పటి వరకు తెలంగాణకు రూ.41,677 కోట్లు మంజూరు చేసినట్టు చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా 1326కి.మీ కవచ్ టెక్నాలజీ పనిచేస్తోందని తెలిపారు.

# ఆర్టీవో కార్యాలయంలో అడ్డగోలుగా దోపిడీ

## - వారాలు గడుస్తున్న ఆమోదానికి నోచుకోని ఫైల్స్



**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు) ఫిబ్రవరి 03 :** స్థానిక జగిత్యాల జిల్లా తాటిపెల్లి లో గల ఆర్టీఓ కార్యాలయం లో డబ్బులు తడపందే పని అయ్యేట్లు లేని చందంగా కనిపిస్తుంది. తెలంగాణ ప్రభుత్వం ఏజెంట్లు లేని ఆర్టీఓ కార్యాలయ నిర్వహణకై పార దర్శకత ప్రదర్శిస్తూ మీ సేవ యాప్ ని ఆండ్రాయిడ్ మొబైల్ కు వాడుకలోకి తెచ్చింది. గతంలో టి యాప్ పోలియో అనే ఆప్ ,కాలాను గమనంగా తెలంగాణ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో మీ సేవగా రూపాంతరం చెంది అందుబాటులోకి వచ్చింది. ఇందులో పలు రకాల సేవలను కార్యాలయాలను సందర్శించకుండానే సెల్ఫీ ఫోటోలతో పలు రకాల సర్టిఫికెట్లు డ్రైవింగ్ లైసెన్స్ సంబంధిత కార్యకలాపాలు చేసుకునే సదుపాయం కలదు. ఇందులో భాగంగా ఓ వ్యక్తి మీసేవ మొబైల్ ఆప్ ని ఉపయోగించి తనకున్న డ్రైవింగ్ లైసెన్సును రెన్యువల్ చేయడానికి జనవరి నెలలో 25 తారీఖు న దరఖాస్తు చేసుకోగా సుమారు వారం రోజులు గడిచినప్పటికిని తన దరఖాస్తును ఆమోదించకపోవడంతో ప్రజావాణిలో ఫిర్యాదు చేసుకున్నాడు. సదరు వ్యక్తి తన డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్ ను ఆన్లైన్లో నిర్ణీత సమయంలో ఆమోదించకపోవడంపై ఆర్ టి ఓ కార్యాలయ సిబ్బంది ఏజెంట్లను పోషిస్తున్నారని, దరఖాస్తుదారులు నేరుగా ఆర్టిఓ కార్యాలయాన్ని సందర్శిస్తే అక్కడ ఉన్న సిబ్బందికి ఏజెంట్ల ద్వారా డబ్బులు తీసుకునే అవకాశం ఉంటుందని, ఆర్టీవో కార్యాలయాన్ని సందర్శించకుండా నేరుగా ఆన్లైన్లో రెన్యువల్ చేసుకుంటే సిబ్బందికి ఒరిగేది ఏమీ ఉండదని మండిపడ్డారు.

# గ్రీవెన్స్ డే తో బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు

## - జిల్లా పోలీసు కార్యాలయంలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ



**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) ఫిబ్రవరి 03 :** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 12 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారుని కి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు.బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు

# పోలీసు శాఖలో ఆర్మడ్ రిజర్వ్ విభాగం పాత్ర చాలా కీలకం

## - జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఘనంగా సాయుధ బలగాల డీ-మొబిలైజేషన్ పరేడ్

## - ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా అశోక్ కుమార్





**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) ఫిబ్రవరి 03 :** శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్, ప్రధాన విభాగాలతో పాటు ఏఆర్ విభాగం కూడా ఎంతో సమర్ధవంతంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. ఎన్నో సమస్యాత్మక పరిస్థితుల్లో, పండుగల బందోబస్తు, ఎన్నికల బందోబస్తు నిర్వహణ, గణేష్ నిమజ్జనం ఊరేగింపు వంటి విధుల నిర్వహణలో ఆర్మ్డ్ రిజర్వు పోలీసుల కృషి ఎంతో ఉందని అభినందించారు. సోమవారం జిల్లా పోలీసు హెడ్క్వార్టర్స్ నందు 15 రోజుల పాటు సాగిన జిల్లా అర్మడ్ రిజర్వ్ సిబ్బంది మొబిలైజేషన్ ముగింపు కార్యక్రమంలో జిల్లా అశోక్ కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ముందుగా జిల్లా అర్మడ్ సిబ్బంది నుండి ఎస్పీ గౌరవ వందనాన్ని స్వీకరించారు. 05 ప్లటూన్లతో ఏర్పాటు చేసిన ఈ పరేడ్ నకు అడ్మిన్ ఆర్ఐ కిరణ్ కుమార్ ప్లటూన్ కమాండెర్ గా వ్యవహరించారు. పదిహేను రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో ఇండోర్,ఔట్డోర్,ఫైరింగ్ ప్రాక్టీస్ లో పాల్గొన్నారని ఏఆర్ అదనపు ఎస్పి బీమ్ రావు ఎస్పీకి వివరించారు.అనంతరం ఎస్పీ మట్లాడుతూ.... ఆర్మడ్ రిజర్వ్ సిబ్బంది మొత్తం ఒకే దగ్గరకు వచ్చి శిక్షణా సమయంలో నేర్చుకున్న అంశాలను మరోసారి గుర్తు చేసుకునే అవకాశం మోబిలైజేషన్ ద్వారా కలుగుతుందని అన్నారు. పోలీసుశాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని,భాద్యతగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించాలని సూచించారు.ఈ మొబిలైజేషన్ కార్యక్రమం ద్వారా శారీరక దృడత్వంతో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుందని అన్నారు.అనంతరం అక్కడ పాల్గొన్న అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వెంటనే అట్టి సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపడతామని తెలియజేశారు. నిరంతరం విధులలో ఉండే పోలీసు అధికారులు,సిబ్బందికి వ్యక్తిగత,కుటుంబపరమైన,శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లపుడూ ముందుంటామని వివరించారు.ఈ డీ-మొబిలైజేషన్ పరేడ్ కార్యక్రమాన్ని సుందరంగా ఏర్పాటుచేసిన అధికారులను అభినందించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బీమ్ రావు గారు ,రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్ ,రామకృష్ణ ,వేణు, రిజర్వ్ సబ్- ఇన్స్పెక్టర్ లు మరియు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) ఫిబ్రవరి 03 :** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల ( ఫిబ్రవరి 1వ తేది నుండి 28 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ గారు తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# 25 క్వింటాల పిడియస్ బియ్యం పట్టివేత




**మెట్ పల్లి (మన వెలుగు) ఫిబ్రవరి 03 :** పట్టణంలోని కోదండ రామాలయం ముందు మాకు వచ్చిన సమాచారం మేరకు సివిల్ సప్లై వారితో వాహనాలు తనిఖీ చేస్తుండగా బొలెరో వ్యాన్ నంబరు టీఎస్ 21, 7963 గల బండి దాని డ్రైవరు మరియు ఓనరు ఎండి అజీమ్, మెట్పల్లి పట్టణ నివాసి తన వాహనంలో సుమారు 25 క్వింటాల పిడియస్ రైసు అక్రమంగా తీసుకోవచ్చు ఉండగా అట్టి వ్యానును ఆపి అట్టి వ్యానులోని బియ్యమును స్వాధీనపరచుకొని తదుపరి చర్య నిమిత్తం బోలోరో వ్యానును మరియు దాని యొక్క డ్రైవర్ మరియు ఓనర్ను తగు చర్య నిమిత్తం పంచనామా వ్రాసి స్వాధీన పరుచుకోనైనది ఇట్టి తనిఖీలలో మెట్పల్లి ఎస్సై కిరణ్ కుమార్ మరియు తన సిబ్బందితో మరియు సివిల్ సప్లై సిబ్బంది కలిసి తనిఖీ చేశారు.

# క్యాన్సర్ తో మరణించిన ఎస్ఐ రాజమౌళి కుటుంబానికి

## 4 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేత




**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) ఫిబ్రవరి 03 :** 2012 పోలీస్ ఎస్.ఐ బ్యాచ్ కి చెందిన తోటి మిత్రుడు రాజమౌళి 2018 సంవత్సరంలో క్యాన్సర్ తో మరణించినందున అతడి కుటుంబాన్ని ఆదుకోవడం కొరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో విధులు నిర్వహిస్తున్న 2012 పోలీస్ ఎస్.ఐ బ్యాచ్ మేట్స్ అందరు కలిసి 4 లక్షల రూపాయలు సమకూర్చినారు. వాటిని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ చేతుల మీదుగా రాజమౌళి సతీమణి ,కూతురుకి 4 లక్షల రూపాయల చెక్ ను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ...2012 పోలీస్ బ్యాచ్ కి చెందిన తోటి బ్యాచ్ మేట్స్ మేము అండగా ఉన్నాము అని ముందుకు వచ్చి రాజమౌళి కుటుంబానికి 4 లక్షలు ఆర్ధిక సాయం అందించడం హర్షించ దగ్గ విషయమన్నారు. రాజమౌళి కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుందని, వారికి ఏదైనా సమస్య వస్తే నేరుగా సంప్రదించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు లు శ్రీనివాస్,వేణుగోపాల్, కృష్ణ రెడ్డి ,రవి ,వేణు ,రహీమ్ పాల్గొన్నారు.

# చదువుల తల్లి వేషధారణలో చిన్నారి



**ముధోల్ ( మన వెలుగు )ఫిబ్రవరి 03 :** వసంత పంచమి సందర్భంగా మండల కేంద్రమైన ముధోల్ లోని రబింద్ర ఉన్నత పాఠశాల్లో సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి ఓ చిన్నారి సరస్వతి మాత వేషధారణలో వచ్చి ఆకట్టుకుంది. చిన్నారిని చేతిలో వీణ, అమ్మవారి వస్త్రధారణలో కిరీటంతో బాల సరస్వతి మాతగా అందంగా అలంకరించారు. అనంతరం ప్రిన్సిపాల్ అసంవర్ సాయినాథ్ మాట్లాడుతూ.. వసంత పంచమి రోజు అక్షరాభ్యాసం చేస్తే చిన్నారుల మేధోశక్తి పెంపొంది విద్యపై మక్కువ పెరుగుతుందన్నారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY



## 3వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2025 లో

## పతకాలు సాధించిన జిల్లా పోలీస్ సిబ్బందిని అభినందించిన ఎస్పి

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) ఫిబ్రవరి 03 :** కరీంనగర్‌లో జరిగిన 3వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2025 జనవరి 28 నుండి ఫిబ్రవరి 1 వరకు జరిగిన ఈ క్రీడలో జిల్లా కి చెందిన క్రీడాకారులు 3-రజత మరియు 2-కాంస్యం పతకాలు సాధించారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ జిల్లా, జోనల్ స్థాయిలో ఉత్తిమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించినందుకు ముందుగా క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తిని కనబరుస్తూ రాబోవు రోజుల్లో జాతీయస్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ రాజు సిల్వర్ మెడల్,ఎఆర్ కానిస్టేబుల్,మల్లేశం,టేబుల్ టెన్నిస్,బ్రోన్జ్



మెడల్, ఎఆర్ కానిస్టేబుల్ నరేందర్, వేట్ లిఫ్టింగ్ సిల్వర్ పవర్ లిఫ్టింగ్ బ్రో మెడల్, ఎఆర్ కానిస్టేబుల్ సాయి మాధవన్ , యోగ సిల్వర్ మెడల్, ఈ కార్యక్రమములో అదనపు ఎస్పి బీమ్ రావు, ఆర్ఐ లు కిరణ్ కుమార్ ,రామకృష్ణ పాల్గొన్నారు.

## నాటుసారా తయారీ స్థావరాలపై ఎక్సైజ్,పోలీసుల దాడులు

**- రెండు మండలాల్లోని ఏడు గ్రామాల్లో ముకుమ్మడి దాడులు**

**- ఎనిమిది కేసుల్లో ఎనిమిది మందిపై కేసు నమోదు.**

**- 46 లీటర్ల నాటుసారాతో పాటు 150 కేజీల పంచదార, 4 కేజీల యేస్టు స్వాధీనం**

**ములుగు ప్రతినిధి (మన వెలుగు) ఫిబ్రవరి 03 :** నాలుగు ఎక్సైజ్ టీమ్‌లు సివిల్ పోలీస్‌లు కలిసి సంయుక్తంగా సోమవారం ములుగు, వెంకటపురం మండలాల్లోని ఏడు గ్రామాల్లో నాటుసారా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించారు. ములుగు మండలంలోని మల్లంపల్లి, జకారం, అబ్బాపూర్, శ్రీరాములపల్లి, వెంకటపురం మండలంలోని ఎంచన్‌చర్లపల్లి, మల్లయ్యపల్లి, నల్లగుంట గ్రామాల్లో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 46 లీటర్ల నాటుసారాను, 150 కేజీల పంచదారను, 4 కేజీల యేస్టు, 1300 లీటర్ల బెల్లం పానకం, మూడు మొబ్కెయిల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఎనిమిది కేసులు నమోదు చేసి ఎనిమిది మందిని తహశీల్దార్ ముందు బ్కెండోవర్ చేశారు. పట్టుకున్న సామాగ్రి విలువ రూ. 5 లక్షల మేర ఉంటుంద%-%ని అంచనా వేశారు. ఈ దాడుల్లో హైద%-%రాబాద్ ఎస్ టి ఎఫ్ బి టీమ్ లీడర్ ప్రదీప్‌రావు, ఎస్సై బాలరాజు, ములుగు ఎక్సైజ్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ సుధీర్,



బృందం, డి టి ఎఫ్ భూపాల్‌పల్లి రాజసమ్మయ్య, లింగయ్య బృందం, ఎసీ ఎన్ ఫోర్స్‌మెంట్ సీఐ రజిత బృందం, వెంకటపురం పోలీస్ స్టేషన్ ఎస్సై బృందం నాటుసారా బ ట్టీలపై దాడులు నిర్వహించారు. నాటు సారా బట్టీలపై దాడులు నిర్వహించడం పట్ల ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ విబి కమలా సన్ రెడ్డి సిబ్బందిని అభినందించారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

**- పాఠశాలల్లో చిన్నారులకు అక్షరభ్యాసం**



**ముధోల్ (మన వెలుగు) ఫిబ్రవరి 03 :** వసంతపంచమిని పురస్కరించుకొని మండల కేంద్రమైన ముధోల్లోని రబింద్రా- సరస్వతీ శిశుమందిర్-అక్షర పాఠశాలల్లో సోమవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణాల మధ్య తల్లింద్రులు చిన్నారులు భక్తిశ్రద్ధలతో అక్షరభ్యాసం చేయించారు. అంతకుముందు చదువుల తల్లి సరస్వతీ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జ్ఞానం, వాక్కు, విద్య మొదలైన శక్తులే సరస్వతీ మాత అన్నారు. ఆంగ్ల మాద్యమంలో విద్యాబోధన జరిపినప్పటికీ దేశ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు అందించడం మన కర్తవ్యం అని అన్నారు. పలువురు విద్యార్థులు వసంత పంచమి సందర్భంగా ప్రవేశాలు పొందారు. ఇందులో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అసంవార్ సాయినాథ్, సారథి రాజు, సుభాష్ జారికోటే, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కుంటాల మండలంలో కరెంటు కోతలపై బిఆర్ఎస్ సమన్వయ కమిటీ ఆందోళన

**ముధోల్ (మన వెలుగు) ఫిబ్రవరి 03 :** కుంటాల మండల కేంద్రంలో బిఆర్ఎస్ నియోజకవర్గ ముధోల్ సమన్వయ కమిటీ సభ్యులు కరెంటు కోతలపై గంతులు పెట్టారు. ఈ సందర్భంగా, బిఆర్ఎస్ నాయకుడు కిరణ్ కొమ్రే వార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అప్రకటిత విద్యుత్ కోతలు రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని విమర్శించారు. వేసవికాలం ప్రారంభం కావడానికి ముందు కరెంటు ఎప్పుడూ వస్తుంది, ఎప్పుడూ పోతుంది అనే అనిశ్చిత పరిస్థితి ఏర్పడిందన్నారు. దీంతో, రైతులు తనిచ్చిన పనుల్లో అంతరాయం కలుగుతుందని చెప్పి, విద్యుత్ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో



పార్టీ కన్వీనర్ దత్తాత్రి, బిఆర్ఎస్ జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు దశరథ్ పెంటవార్, మాజీ సర్పంచ్ కిషన్, బొంతల పోశెట్టి, శ్రీనివాస్, దేవదాస్ వంశీ మహేష్, జక్కుల సతీష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టువస్త్రాలు సమర్పించిన నిర్మల్ జిల్లా కలెక్టర్

**బాసర (మన వెలుగు) ఫిబ్రవరి 03 :** బాసర జ్ఞాన సరస్వతి ఆలయంలో వసంత పంచమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కుటుంబ సమేతంగా ఆలయానికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల రద్దీకి ఇబ్బందులు లేకుండా అధికారులకు సూచనలు ఇచ్చారు. ఎస్పీ జానకి షర్మిళ, అదనపు ఎస్పీ అవినాశ్ కుమార్, భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి వేడుకలను పర్యవేక్షించారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయంలో వసంత పంచమి ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. ఫిబ్రవరి 3, 2024 న జరిగిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కుటుంబ సమేతంగా హాజరై, జ్ఞాన సరస్వతి, మహాలక్ష్మి, మహంకాళి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, కలెక్టర్‌కు తీర్థ ప్రసాదాలను అందజేశారు. వసంత పంచమి సందర్భంగా భక్తుల రద్దీ పెరగడంతో అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు. కలెక్టర్ అభిలాష అభినవ్ భక్తుల దర్శన సౌకర్యాలపై అధికారులను పర్యవేక్షించి, ఎప్పటికప్పుడు సూచనలు అందించారు. ఈ ఉత్సవాల నిర్వహణలో ఎస్పీ జానకి షర్మిళ, అదనపు ఎస్పీ అవినాశ్ కుమార్, భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, ఆలయ ఇంచార్జి ఈవో సుధాకర్ తదితరులు కీలక భూమిక పోషించారు. భక్తుల భద్రత కోసం పోలీస్ విభాగం ప్రత్యేక చర్యలు చేపట్టింది.



## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ సీఈఐఆర్ టెక్నాలజీతో

## స్వాధీనం చేసుకుని తిరిగి బాధితునికి అప్పగింత

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) ఫిబ్రవరి 03 :** కోరుట్ల పట్టణంకి చెందిన అబ్దుల్ జలీల అనే వ్యక్తి 20 రోజుల క్రితం 1,46,000 రూపాయల విలువగల ఆపిల్ 16 పిఆర్వో పోగ అతను వెంటనే సీఈఐఆర్ పోర్టల్ లో ఫోన్ నెంబర్ ను మరియు ఐఎంఈఐ నంబర్ ను అప్లోడ్ చేయడం జరిగింది. సీఈఐఆర్ టెక్నాలజీతో ఆ యొక్క ఫోను ట్రేస్ చేసి సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ చేతుల మీదుగా బాధితునికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే, లేదా గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొని పోయిన వారు వెంటనే సీఈఐఆర్ పోర్టల్ పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చని, తద్వారా కోల్పోయిన ఫోన్ను తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ



సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోయినటువంటి ఫోన్ ను త్వరితగతిన ట్రేస్ చేసి బాధితునికి అప్పగించినందుకు సీఈఐఆర్ టీమ్ ను ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రఫిక్ ఖాన్ మరియు సీఈఐఆర్ టీం పాల్గొన్నారు

## భక్తులకు ఇబ్బంది కలగకుండా చూసుకుంటాం

**- మున్నూరుకాపు సంఘ అధ్యక్షులు రోళ్ల రమేష్**

**బాసర (మన వెలుగు) ఫిబ్రవరి 03:** ముధోల్ నియోజకవర్గం మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో బాసర శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయంలో భక్తులకు పండ్లు మరియు బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు రోళ్ళ రమేశ్ ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమం నిర్వహించబడింది. భక్తులందరికీ మంచి జరగాలని, విద్యా దేవత అయిన సరస్వతి మాత ఆశీర్వాదాలు అందాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భైంసా డివిజన్ ఎఎస్పీ అవినాష్ కుమార్, నిర్మల్ డివిజన్ ఎఎస్పీ రాజేష్ మీనా పాల్గొని భక్తులకు సేవలు అందించారు. సంఘ కార్యవర్గ సభ్యులు జంగం రాజేందర్, బలగం దేవేందర్, అంబటి శ్రీనివాస్, లోకేశ్వరం మండల అధ్యక్షుడు మంద లింగన్న, కుబీర్ మండల



అధ్యక్షుడు సిద్ధంవార్ వివేకానంద్, తానూర్ మండల అధ్యక్షుడు గార్గోట్ పోశెట్టి, మైలాపూర్ సంఘం అధ్యక్షుడు నానం విజయ్, మమ్మాయి గంగాధర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ కేటాయింపులు తెలంగాణకు మొండి చేయి

**- మాజీ ఎమ్మెల్యే జి విట్టల్ రెడ్డి**

**ముధోల్ (మన వెలుగు) ఫిబ్రవరి 03 :** కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపారని ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి. విట్టల్ రెడ్డి ఆరోపించారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్- జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ముధోల్ మాజీ శాసనసభ్యులు జి. విఠల్ రెడ్డి ఆధ్వర్యంలో బైంసా పట్టణ కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా తీవ్ర అన్యాయం చేసినందుకు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం యావత్ భారత దేశంలో గల అన్ని రాష్ట్రాలకు సమానంగా చూడాలని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తెలంగాణ పట్ల సవితి తల్లి ప్రేమ చూపిస్తూ ఎప్పుడు కూడా నిధుల విషయంలో తీవ్ర అన్యాయం చేస్తుందని ఆరోపించారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కు వ్యతిరేకంగా బీహార్ కు మరియు ఆంధ్రప్రదేష్ రాష్ట్ర లకు నిధులు మళ్ళించారని అన్నారు. ప్రజలందరూ ఈ విషయాన్ని గమనిస్తూ ఉన్నారు అని వచ్చే



స్థానిక సంస్థల గత ఎన్నికలలో ప్రజలు తప్పకుండా బిజెపికి బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో బైంసా ఏఎంసీ చైర్మన్ ఆనందరావు పటేల్, వైస్ చైర్మన్ ఎండి ఫరూక్ అహ్మద్, మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ సాగరబ్బాయి రాజన్న, అడ్వకేట్ ప్రసంజిత్, సాయిలు మైస్కార్, హైమద్ మోయ్యొద్దీన్, హైమద్ ఖాన్, భూమన్న, దేవిదాస్ గడపలే, తాలూకా యూత్ ఉపాధ్యక్షులు ధన, భైంసా మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు దిక్షిత్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ శంకర్ పటేల్, అవినాష్, సాయి, శ్రీను, సోమాజి, గాపూర్ ఇమ్రానొద్దీన్ అహ్మద్ ఖాన్, కార్యకర్తలు ఉన్నారు.

## గడ్డం సుభాష్ విడిసి కార్యవర్గ సభ్యులకు సన్మానం

**ముధోల్ (మన వెలుగు) ఫిబ్రవరి 03 :** ముధోల్ గ్రామ వాసి సమాజ్ భూషణ్ అవార్డు గ్రహీత గడ్డం సుభాష్ ను అదేవిధంగా నూతనంగా ఎన్నికైన విడిసి అధ్యక్షుడు వరగంటి విఠల్, ఉపాధ్యక్షుడు నాగేష్, కోశాధికారి వెంకటేష్ ను యనుపోతుల శంకర్, సాయినాథ్ శాలువతో ఘనంగా సన్మానించారు. సమాజ సేవలో తనదైన గుర్తింపు పొంది మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ రావు చవాన్ చేతుల మీదుగా శసకియ సమాజ్ భూషణ్ పురస్కారాన్ని అందుకున్న గడ్డం సుభాష్ కు అభినందనలు తెలిపారు. అదేవిధంగా నూతన విడిసి బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవింద్ పటేల్, శంకర్, రామచందర్, రాజు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## అష్ట రామాలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**ముధోల్ (మన వెలుగు) ఫిబ్రవరి 03 :** బాసర పుణ్యక్షేత్రమైనటువంటి సరస్వతి ఆలయంలో అమ్మవారి సేవలో వసంత పంచమి పురస్కరించుకొని అష్ట రామాలయం నుండి రెండు రోజులుగా ప్రతి రోజు 60 మంది చొప్పున ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు బాసర క్షేత్రానికి విచ్చేసినటువంటి భక్తులకు క్యూలైన్లలో వెళ్తున్న భక్తులకు త్రాగునీరు, పాలు అందిస్తూ సేవలందిస్తున్నారు. గర్భగుడిలో వివిధ గ్రామాల నుంచి వచ్చినటువంటి భక్తులకు అనేక సేవలందిస్తూ బాసర ఆలయా ఏవో, టెంపుల్ సిబ్బందికి సహకరిస్తూ సమన్యాయంతో ఎటువంటి ఇబ్బంది కలగకుండా సహకరిస్తున్నందుకు ఆలయ యాజమాన్యం, అష్ట రామాలయ ఐడి కార్డులు జిల్లా కలెక్టర్ అభినవ్ అభిలాష పరిశీలించి అభినందించారు. వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ మహిళా సేవా కమిటీ అధ్యక్షులు కవిత ఆధ్వర్యంలో 60 మంది సేవలో పాల్గొన్నారు. కృష్ణవేణి ఆధ్వర్యంలో పాల్గొన్నారు ఈ 120 మంది సేవకులను సమన్వయకర్తగా కండేలా అశోక్ దగ్గరుండి చూసుకున్నారు. ఈ సందర్భంగా రామాలయ చైర్మన్ సంతోష్ రెడ్డి మాట్లాడుతూ బాసర పుణ్యక్షేత్రంలో అష్ట రామాలయానికి ప్రాధాన్యత ఇచ్చి సేవా భాగ్యం కలిగించినందుకు ధన్యవాదాలు తెలిపారు.